TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :01 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.26.07.2025 పేజీలు :8, వెల:రూ.1.00

## స్థానికంపై సందిగ్ధం!

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు అంశం కేంద్రంలోని మోడీసర్కార్ నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీన్ని ఆమోదిస్తే, బీజేపీ పాలిత రాష్ట్రాలతో పాటు కేంద్రంలోనూ ఇదే ప్రధాన డిమాండ్‌గా మారే అవకాశం ఉంది. తిరస్కరిస్తే ఓబీసీ వర్గాల్లో బీజేపీపై వ్యతిరేకత పెరుగుతుంది. ఇప్పటికే కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయక తప్పని పరిస్థితి మోడీ సర్కార్‌కు ఏర్పడింది. ఓబీసీ రిజర్వేషన్ల విషయంలోనూ తెలంగాణ ప్రతిపాదనల్ని స్వీకరిస్తే, రాజకీయంగా ఎదురయ్యే సమస్యలు, సవాళ్లపై బీజేపీ అధిష్టానం మల్లగుల్లాలు పడుతోంది. తమ సొంత ఎజెండా పక్కకు పోతున్నదనే వాదన కూడా ఆ పార్టీలో వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు చెప్పింది. మొదటి నెలలో 'స్థానిక' రిజర్వేషన్ల లెక్క తేల్చాలని సూచించింది. ఆ తర్వాత రెండు నెలల్లో ఎన్నికలు పూర్తిచేయాలని దిశానిర్దేశం చేసింది. ఆమేరకే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించింది. దానికోసం స్థానిక ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు మించరా దంటూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పంచాయితీరాజ్ చట్టం-2018ని సవరిస్తూ ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపింది.

కేంద్ర హెూంశాఖకు

దీనిపై ఈనెల 21 నాటికి గవర్నర్ ఆమోదం లభిస్తే, ఆ వెంటనే గెజిట్ ప్రచురించి, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధం చేయొచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ అనూహ్యంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ముసాయిదా ఆర్డినెన్స్‌ను న్యాయ సమీక్ష కోసం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు పంపారని ప్రచారం జరుగుతోంది. దీన్ని పరిశీలించిన కేంద్ర హెూం మంత్రిత్వశాఖ 30 నుంచి 32 అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిరిగి రాష్ట్రానికి పంపినట్టు సమాచారం. అయితే దీనిపై గవర్నర్ కార్యాలయం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు. ఆర్డినెన్స్‌ను ఆమోదించనూ లేదు.

కేంద్రమంత్రుల అర్థంలేని వ్యాఖ్యలు

42శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను తప్పించాలని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు డిమాండ్ చేస్తున్నారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి అదే స్థాయిలో కౌంటర్ సమాధానం చెప్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలై న గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్రల్లో అక్కడి ప్రభుత్వాలు ముస్లింలకు ఇస్తున్న రిజర్వేషన్లను తొలగిస్తే, రాష్ట్రంలోనూ ఆలోచిస్తామని బంతిని బీజేపీ కోర్టులోకే నెట్టారు. దీనితో బీజేపీ రాజకీయ సంకటంలో పడింది.

ఎవరి ప్రయోజనాలు వారివే

స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయా లేదా అనే సందేహం అన్ని రాజకీయపార్టీల్లోనూ ఉంది. నిర్ణీత గడువు లోపు ముసాయిదా ఆర్డినెన్స్‌కు గవర్నర్ నుంచి ఆమోదం లభిస్తే, ఆ క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ భావిస్తున్నది. కేంద్ర హెూం మంత్రిత్వశాఖ న్యాయసమీక్షలో అడ్డంకులు లేకుండా చూసి, బిల్లు ను ఆమోదింపచేశామని ప్రచారం చేసుకోవాలనే ఎత్తుగడలో బీజేపీ ఉంది. కాదంటే ముస్లింలను బూచిగా చూపి, విభజన రాజకీయాలకు ఆజ్యం పోయాలనే ఎత్తుగడలో ఉంది. ఈ ఆర్డినెన్స్‌పై ఏది జరిగినా సమానంగా స్వీకరించి,




రాజకీయ సవాళ్లు విసిరేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉంది. ఆమోదం పొందితే మా పోరాటాల ఫలితమే అనీ లేకుంటే కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నది.

ఢిల్లీలో సీఎం మకాం

నిర్ణీత గడువులోపు గవర్నర్ నుంచి ఆర్డినెన్స్‌కు ఆమోదం రాకుంటే స్థానిక ఎన్నికలు పాత పద్ధతిలోనే నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్డినెన్స్‌కు ఆమోదం పొందటం కోసం ఢిల్లీ స్థాయిలో ఒత్తిడి తెచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి రెండ్రోజులు అక్కడే మకాం వేసి ప్రయత్నాలు చేశారు. ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని జాతీయ ఎజెండా గా మార్చేందుకు ప్రయత్నించారు. పార్లమెంటు సమావేశాలు జరుగు తున్న నేపథ్యంలో ఓబీసీ రిజర్వేషన్ల డిమాండ్‌ను ఇతర పార్టీల ప్రధాన ఎజెండాలోనూ చేర్చడంలో సీఎం సక్సెస్ అయ్యారు. అయితే ఈ ఒత్తిళ్లు కేంద్ర ప్రభుత్వంపై ఏ మేరకు పనిచేస్తాయో వేచిచూడాలి. గురువారం రాత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

జనంలోకి సీపీఐ(ఎం)

ఈ పార్టీలన్నీ కేవలం ఓట్లు, సీట్ల కోసం ఎత్తుగడలు వేస్తుంటే, సీపీఐ(ఎం) మాత్రం ప్రజాక్షేత్రంలో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ, స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ క్షేత్రస్థాయిలో ప్రజలే కేంద్రంగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. స్థానిక సమరంపై ఇప్పటికే తమ రాజకీయపంథాను ఆయన ప్రకటించారు.

గతంలో..

గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లును గవర్నర్‌కు పంపి, దాన్ని అప్పటి

గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఆమోదించలేదంటూ ప్రచారం చేసిన విషయం తెలిసిందే. ఇది తెలియగానే పాండిచ్చేరి నుంచి హుటాహుటిన రాజ్‌భవన్‌కు వచ్చిన గవర్నర్ తమిళసై ప్రభుత్వ అధికారులను పిలిచి, వివరణలు కోరి, ఆ బిల్లును ఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంలో రాజకీయకోణం ఉన్నా, ఎట్టకేలకు ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి మార్గం సుగమమైంది. ఇప్పుడు కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదే తరహా రాజకీయాన్ని కోరుకుంటున్నట్టు కనిపిస్తున్నది.

## ఫీజుల నిర్ధారణకు కమిటీ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్య కళాశాలల్లో ఫీజుల నిర్ధారణకు సవరణ మార్గదర్శకాల సూచనల కోసం ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ఉన్నత విద్యా చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి అధ్యక్షతన అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఎస్‌సిడిడి కమిషన్ ఎన్.క్షితిజ, స్టేట్ ఆడిట్ విభాగం డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డిటిసిపి డైరెక్టర్ ఎన్.దేవేందర్ రెడ్డి, ఉన్నత వి ద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్, జెఎటియుయుహెచ్ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, ఒయు ఇంజనీరింగ్ విభాగం డీన్ ఎ. క్రిష్ణయ్య తో పాటు కమిటీ చైర్మన్ కోరుకుంటే మరో ఇద్ద రు విషయ నిపుణులను కమిటీలో సభ్యులుగా నియమించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజు ల విధానం, సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ప రిశీలించి ప్రభుత్వానికి సిఫార్సులు చేయనున్న ది. కళాశాలలు పాటిస్తున్న ప్రమాణాలు, సౌకర్యాలను పరిశిలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. రాష్ట్రంలో మూడేళ్లకోసారి ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సుల ఫీజులను సవరిస్తారు. మూడేళ్లు పూర్తి కావడంతో ఈ ఏడాది ఫీజుల సమీక్ష కోసం రాష్ట్ర ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టిఎఎఫ్ఆర్‌సి) నోటిఫికేషన్ ఇచ్చింది. కాలేజీలు ఫీజులు పెంచుతూ ప్రతిపాదనలు సమర్పించగా.. యాజమాన్యాలను టిఎఎఫ్ఆర్‌సి అధికారులు పిలిపించి చర్చించారు. ఆ సందర్భంలో కళాశాలల యాజమాన్యాలు అంగీకరించిన ఫీజులను టిఎఎఫ్ఆర్‌సి రిజిస్టర్‌లో నమోదు చేసింది.

వివిధ కారణాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది పాత ఫీజులను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫీజులపై త్వరలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని విద్యాశాఖ తెలిపింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఫీజులను ఆ కమిటీ పరిశీలిస్తుందని, వాటితోపాటు అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సుప్రీం కోర్టు, హైకోర్టుల ఆదేశాల మేరకు ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. కాగా, కొన్ని కళాశాలలు అధ్యాపకులకు ఎక్కువ మొత్తంలో వేతనాలు ఇచ్చినట్లు, నిర్వహణ పనులకు అధికంగా ఖర్చు చేసినట్లు తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటి(టిఎఎఫ్ఆర్‌సి)కి తప్పుడు లెక్కలు సమర్పించాయన్న ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. ఫీజులపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని భావించిన ప్రభుత్వం కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది, ల్యాబ్‌లు, భవనాలు, బోధన ప్రమాణాలు, ఇతర వసతుల వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఈ ఏడాది పాత ఫీజులను కొనసాగించాలని నిర్ణయించిన ప్రభుత్వం చెప్పినట్లుగానే ఫీజుల నిర్ధారణకు సవరణ మార్గదర్శకాల సూచనల కోసం ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది.

## సర్కార్ దవాఖానాలో సుగర్ గోలీలేవి?



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ప్ర భుత్వాసుపత్రుల్లో ఇన్సులిన్, మందులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకు నే స్తోమత లేక ప్రభుత్వాసుపత్రులకు వెళితే అ క్కడ అవసరమైన మందులు ఉండటం లేదు. తెలంగాణ దేశంలో మధుమేహం ప్రబలంగా ఉన్న రాష్ట్రాల్లో మూడో స్థానంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పిహెచ్‌సిలలో నాలు గు నెలలుగా ఇన్సులిన్ అందుబాటులో లేకపోవడంతో మధుమేహంతో బాధపడుతున్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటుగా కొనేందుకు డబ్బుల్లేక కొందరు ఉచితం గా ఇచ్చిన మందులనే తీసుకొని వెళు తుండడం తో వ్యాధి నయం కావడం లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా పంపిణీ చేయాల్సిన 863 ఔషధాల్లో, ప్రస్తుతం కేవలం 266 మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలిసింది. దాంతో ప్ర భుత్వ వైద్యంపైనే ఆధారపడిన పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేదలు ప్రైవేటులో డబ్బులు ఖర్చు చేసి వైద్యం

చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తుంటారు. అవసరమైన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో బయట కొనుక్కునే పరిస్థితి తలెత్తుతోంది. దాంతో పేద రోగులు లబోదిబోమంటున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. చాలా ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు సరిపడా మందులు లభించడం లేదు. చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రులకు వెళు తున్న నిరుపేదలకు ఆర్థిక భారం తప్పడం లేదు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే నిరుపేద రోగులకు మందుల కొనుగోలు పెను భారంగా మారుతోంది. చికిత్స వరకు ఉచితంగానే అందుతున్నా, మందులు మాత్రం పూర్తి స్థాయిలో దొరకడం లేదని బాధితులు వాపోతున్నారు. డాక్టర్లు రోగులకు ఐదారు రకాల మందులు రాస్తే, అందులో కేవలం ఒకటి లేదా రెండు రకాలకు మించి దొరకడం లేదు.

జీతాలు రాక కాంట్రాక్ట్ డాక్టర్ల ఇబ్బందులు

రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న డాక్టర్లకు మూడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్‌గా విధులు నిర్వర్తిస్తున్నా వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. సకాలంలో వేతనాలు రాకపోతే కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు తమ ఉద్యోగాలు వదిలేసే అవకాశం ఉంది. దాంతో ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరతకు దారితీయవచ్చు.

మేలుకోకపోతే ఇబ్బందే

రాష్ట్రంలో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలతో దోమల ద్వారా వ్యాప్తి చెంది జ్వరాలు మొదలవుతాయి. ఈ సమయంలో ఒపి, ఐపిలకు వచ్చే రోగులు దాదాపు మూడింతలు ఆసుపత్రులకు తాకిడి పెరుగుతుంది. సాధారణంగా కొన్ని నెలలకుగా సరిపడా మందులను వైద్య శాఖ ముందస్తుగానే సమకూర్చుకుంటుంది. లేనిపక్షంలో వ్యాధులు విజృంభిస్తున్నప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన ఔషధాలను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయడం కష్టమవుతుంది. అదేవిధంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న డాక్టర్లకు సకాలంలో వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల కొరత ఏర్పడే అవకాశం ఉంటుంది.

ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత లేదు : డీహెచ్ డాక్టర్ రవీంద్ర నాయక్

రాష్ట్రంలో ప్రభుత్వాసుపత్రుల్లో ఎక్కడా మందుల కొరత లేదని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ తెలిపారు. అన్ని రకాల మందులను ముందుగా సమకూర్చుకుని ఆసుపత్రులకు సరఫరా చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన అన్ని రకాల మందులు ఇచ్చేలా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారని అన్నారు. ప్రస్తుతం మధుమేహం రోగులకు ఇచ్చే ఇన్సులిన్ కూడా అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉందని చెప్పారు. కాంట్రాక్ట్ డాక్టర్లకు పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని, రెండు మూడు రోజుల్లో వారికి జీతాలు అందుతాయని వెల్లడించారు.

## పంటల నమోదులో ఎస్ఏఆర్ డాటా

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలను అంచనా వేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ప్రతిపాదనలు చేసింది. పంటల నమోదులో ఎస్ఏఆర్ డాటా వినియోగం ప్రాముఖ్యతను వివరించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో యూనివర్సిటీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుంటుందని చెప్పారు. అందుకోసం సాంకేతిక పరిజ్ఞానం, ఇతర వసతులను ఉపయోగించి పంటల వారీగా లెక్కలు తీసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల బీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజానాన్ని యూనివర్సిటీ అందించాలని సూచించారు. వివిధ సాంకేతిక సంస్థలతో ఇంతకు ముందు జరిపిన సంప్రదింపుల తరహాలోనే ఇప్పుడు స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో చేసిన ప్రయోగాల తీరును మంత్రికి వివరించారు. వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే



వీలుందని చెప్పారు. ఆ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేపట్టాలంటూ వైఎస్ చాన్సలర్‌కు సూచించారు. సమావేశంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్టర్ సమీరేండు మోహంతి, శాస్త్రవేత్త డాక్టర్ టీఎల్ నీలిమ, పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం. బలరాం, డిజిటల్ అగ్రికల్చర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: గ్రామాల్లో పచ్చదనం-స్వచ్ఛదనం పెంచేలా ఆగస్టు మొదటి వారంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాలు జారీ చేశారు. భారీవర్షాలతో గ్రామీణ రహదారులు దెబ్బతినే ప్రమాదమున్నందున సత్వరమే పునురుద్ధరణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్య పర్యవేక్షణ కోసం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ప్రధాన కార్యాలయంలో డీఈ, ఎస్ఈలతో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో పీఆర్ఆర్డీ శాఖపై మంత్రి సీతక్క అడిషనల్ కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య, గ్రామీణ రోడ్లు, ప్లాంటేషన్‌పై సమీక్ష నిర్వహించారు. వనమహెత్సవం కార్యక్రమంలో వేగం పెంచాలని సూచించారు. మిషన్ భగీరథ పైప్ లైన్లను నిత్యం పరిశీలించాలనీ, వర్షాలు, వరదలతో పైప్‌లు లీకైతే తాగునీరు కలుషితమయ్యే ప్రమాదమున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగు నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అధికారులంతా క్షేత్ర స్థాయిలో పర్యటించాలని



ఆదేశించారు. వర్షాకాలం పూర్తయ్యే వరకు అధికారులందరూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి రోజు నివేదికలు పంపాలని ఆదేశించారు. సమీక్షలో పీఆర్ఆర్డీ శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీధర్, డైరెక్టర్ జి.సృజన, ఈఎన్సీలు కృపాకర్‌రెడ్డి, ఎన్.అశోక్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: నటుడు కమల్ హాసన్ సహా తమిళనాడు నుంచి కొత్తగా ఎన్నికైన నలుగురు రాజ్యసభ సభ్యులు శుక్రవారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన ఇతర ముగ్గురు ఎంపీలు రాజాతి, ఎస్ఆర్. శివలింగం, పి.విల్సన్. కమల్ హాసన్ ఎంఎన్ఎం పార్టీకి చెందినవారు కాగా, మిగిలిన ముగ్గురు డిఎంకెకి చెందినవారు. నలుగురు సభ్యులు తమిళంలో ప్రమాణస్వీకారం చేశారు. తమిళనాడుకు చెందిన ఆరుగురు సభ్యులు గురువారం తమ పదవీకాలం పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేశారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టు భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులిస్తూ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది.

# ఇచ్చోడ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈ సందర్భంగా కేంద్రం లో ఉన్న యూరియా నిల్వలను, పాస్ యంత్రాన్ని , సంఘానికి సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా నిల్వలు కనీసం నాలుగు రోజులకు సరిపడే విధంగా ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, నోటీసు బోర్డుపై ఎరువుల ధరలు , నిల్వల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలనీ, ఈ మేరకు సంఘ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు.

# అజిలాపూర్ ప్రభుత్వ బడిలో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి..




వెల్దండ : అమృత్ తెలంగాణ: వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టు ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉప్పల గట్టు తండా, రావి చెట్టు బాయి తండా , పోచమ్మ గడ్డ తండా పాఠశాలలో శుక్రవారం విద్యార్థి సంఘ నాయకులు సమస్యల పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అజిలాపూర్ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7,8 తరగతులకు క్లాసులు చెప్పడానికి హిందీ , ఇంగ్లీష్ , సోషల్ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు పాఠాలు చెప్పేవారు లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

అదేవిధంగా ఉప్పల గట్టు తండా , రావి చెట్టు బాయి తండా, పోచమ్మ గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో పెయింటింగ్ వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రామ్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పై ముందస్తు సమావేశం





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తెలంగాణ ప్రభుత్వ టాస్క్ ఆర్గనైజేషన్ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్ ప్రదీప్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ - జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో అతి త్వరలో జరగనున్న జాబ్ మేళా ద్వారా దాదాపు 20 IT, Non-IT కంపెనీలు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. SSC నుండి PG వరకూ అర్హత కలిగిన యువతకు టెక్నికల్ , నాన్ టెక్నికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సంబంధిత అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్, ఇతర సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులను ప్రోత్సహించి జాబ్ మేళాలో భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పద్మభూషణ్ రావు, సీఈఓ జితేందర్ రెడ్డి, DRDO ప్రతినిధి రవీందర్, ఉమ్మడి జిల్లా మేనేజర్ సాయి కుమార్, DPO రమేష్, మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలే పాఠశాలల పట్టుగొమ్మలు



తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: గ్రంథాలయాలే పాఠశాలల పట్టుగొమ్మలు అని ఎంఈఓ సత్యనారాయణ శెట్టి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల కొరకు పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించరు. మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రంథాలయాల అభివృద్ధి కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి మండల ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ శెట్టి మాట్లాడుతూ కరోనా కాలంలో విద్యార్థులు టీవీ, మొబైల్ స్క్రీన్ లకు బానిస అయ్యారని, వారిని మళ్లీ పుస్తకాలకు చేరువ చేయాల్సిన బృహత్తర బాధ్యతను ఉపాధ్యాయులు

తలకెత్తుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా కే జయపాల్ రెడ్డి, ఎస్ మనోహర్, ఎం బాలయ్య, కే కార్తీక్ కుమార్, ఏ సుధాకర్ గౌడ్, ఎం సుధాకర్ గౌడ్ లు వ్యవహరించారు.

# దళిత వ్యతిరేక సర్కార్‌ను గద్దె దించుతాం:కెటిఆర్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో దళితులను అణిచివేతకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దెదించుతామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు అన్నారు. కామారెడ్డి జిల్లా, లింగంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ గర్జన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల పట్ల ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. దళిత నాయకుడు ముదాం సాయిలుకు జరిగిన అవమానం క్షమించరానిదని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో మాజీ ఎంపిపి సాయిలుకు పోలీసులు చేసిన అవమానం క్షమించరానిదని అన్నారు. ప్రభుత్వం అండచూసుకునే వారు అలా ప్రవర్తించారని ఆరోపించారు. సాయిలుకు జరిగిన అవమానాన్ని తెలంగాణకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తమ పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు ఇక్కడకు వచ్చానని అన్నారు.

జరిగిన ఘటనకు తప్పక బద్ల తీసుకుంటామని అన్నారు. మాజీ ఎంపిపి సాయిలును ఎక్కడ అవమానపరిచారో అదే వేదికగా ఆయన ఆత్మగౌరవాన్ని కాపాడడానికి ఆయనను ఘనంగా సన్మానించారు. కెసిఆర్ ప్రభుత్వంలో దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ట్యాంక్‌బండ్ వద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టామని అన్నారు. అంబేద్కర్ బోధించిన సూత్రాలను ఒంటబట్టించుకుని కెసిఆర్ 14 ఏళ్లు పోరాడితే తెలంగాణ సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్‌ను చూసి ప్రతిఒక్కరూ స్ఫూర్తిపొందేలా.. 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున తమ హయాంలో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అంబేద్కర్ పేరును సెక్రటేరియట్‌కు పెట్టుకున్నామని. ఇలా ఏ రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న 18 శాతం దళిత జనాభాకు న్యాయం చేయాలని ఉద్దేశంతో దళితబంధును తమ ప్రభుత్వం దశలవారీగా అమలు చేసిందని వివరించారు. దళితులు ఇళ్లు కట్టుకుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు.

ఎల్లారెడ్డి మాజీ ఎంఎల్ఎ జాజాల సురేందర్ మాట్లాడుతూ.. దళితులు కష్టపడి ఇళ్లు కట్టుకుంటే ఇక్కడ ఉన్న ఎంఎల్ఎ ఓర్వలేకపోతున్నాడని ఆరోపించారు. దళితుడైన జెసిబి డ్రైవర్ ఒక్కో రూపాయి కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే నిర్ధాక్షిణ్యంగా కూల్చేశారన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో దళితులను అవమానిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల డయేరియాతో తండ్రీకొడుకులు మృతి చెందితే కాంగ్రెస్ నాయకులు ఒక్కరు కూడా కనీసం పరామర్శించలేదని ధ్వజమెత్తారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ ను కలవాలంటే క్యూఆర్ కోడ్‌తోనే కలవాలని హుకుం జారీ చేశారని. నియోజకవర్గం నిరంకుశ పాలనలో ఉందని చెప్పేందుకు ఇదొక సాక్ష్యమని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని స్పష్టం చేశారు.

లెక్కకు లెక్క అప్పగించాల్సిందే:మాజీ మంత్రి, ఎంఎల్ఎ వేముల ప్రశాంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు లెక్కకు లెక్క అప్పగించాల్సిందేనని మాజీ మంత్రి, ఎంఎల్ఎ ఎంఎల్ఎ ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. దానికి బదులుగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి లెక్క అప్పజెబుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు పాలనలో బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎక్కడ ఇబ్బంది ఎదురైనా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముదాం సాయిలుకు జరిగిన అవమానాన్ని తెలుసుకున్న కెటిఆర్ అక్కడికి వెళ్లాలని తమతో మాట్లాడారన్నారు.

హరిహర వీరమల్లు సినిమాకు రేట్లు ఎలా పెంచారు: దేశపతి శ్రీనివాస్

తాను సిఎంగా ఉన్నన్ని రోజులు రాష్ట్రంలో సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని పేర్కొన్న రేవంత్‌రెడ్డి హరిహర వీరమల్లు సినిమాకు రేట్లు ఎలా పెంచారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. అక్కడ పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఉన్నారు కాబట్టి మెడ మీద కత్తి ఉంటుందని, అందుకే ఆ సినిమాకు రేట్లు పెంచారని ఆరోపించారు.

నిజానికి, అబద్ధానికి మధ్య జరుగుతున్న పోరాటం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నేడు తెలంగాణలో దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు అల్లాడుతున్నారని పార్టీ నేత ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. నిజానికి.. అబద్ధానికి మధ్య పోరాటం జరుగుతోందని.. ప్రజలు ఏవైపు ఉండాలో నిర్ణయించుకోవాలని పేర్కొన్నారు. కమిట్మెంట్, కెపాసిటీ, క్యాలిబర్, కరిష్మా ఉన్న నాయకుడు కెటిఆర్ అని అన్నారు. ఇప్పుడు ఉన్న బాధలను, కన్నీళ్లను కసిగా పెంచుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు ప్రతి ఇంటికి పోయి కడుపులో తలపెట్టి అప్పటి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలని సూచించారు.

ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీని స్పష్టంగా ప్రజలకు కార్యకర్తలు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎలు గంప గోవర్ధన్, బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, జనార్దన్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దిన్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ దఫేదర్ రాజు, పార్టీ రాష్ట్ర నాయకురాలు సుమిత్రానంద్, మాజీ ఎంపిపి ముదాం సాయిలు, పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌తోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు నాయకులు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాల నిర్వహణతోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య..



వెల్దండ :అమృత్ తెలంగాణ: పాఠశాల నిర్వహణ సక్రమంగా ఉన్నప్పుడే ఆ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని వెల్దండ మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం పరిధిలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి చంద్రుడు మాట్లాడుతూ..గ్రంథాలయం నిర్వహణ, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల యొక్క బేస్ లైన్ ప్రగతిని పరిశీలించడం, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి పై ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నేర్పించడం, మధ్యాహ్న భోజనం సంబంధించిన వివరాలను చర్చించడం, విద్యార్థుల యొక్క హాజర్ ను ఆన్లైన్లో నమోదు అంశాన్ని, అదేవిధంగా పలు అంశాలను ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీహెచ్ఎస్ వెల్దండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్,రాజశేఖర్, రిసోర్స్ పర్సన్ విష్ణు ,స్వామి,రాజు,సీఆర్పీ అంజ్యా నాయక్, చంద్రశేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఫోటో. సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి

# వెల్దండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ



వెల్దండ :అమృత్ తెలంగాణ: వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట్ రెడ్డి పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేసుల నమోదు తదితర విషయాలను సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తిలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలకు పలు జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. ముసురు వర్షాలకు జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేస్తూ వాహనాలు డ్రైవ్ చేసేలా చూడాలన్నారు.ఫోటో. వెల్దండ పోలీస్ స్టేషన్లో రికార్డు తనిఖీ చేస్తున్న డి.ఎస్.పి.

# ప్రతిభకు అంగవైకల్యం అడ్డు కాదు: కలెక్టర్

భూపాలపల్లి :అమృత్ తెలంగాణ: దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయని, అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్ 2025 ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మహిళా శిశు దివ్యాన్గుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ నిధులు, పథకాల ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని అన్నారు. మొట్టమొదటి సారిగా మన జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. దివ్యాంగులలో సృజనాత్మకత ను వెలికి తీయడానికి ఇదొక మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాన్గుల పథకాలు ప్రతి మారుమూల గ్రామ స్థాయికి చేర్చాలని, దివ్యాన్గులను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా అవకాశాలు కపిస్తే వైకల్యం తమ ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారని తెలిపారు. అధికారులు దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



భువనగిరి :అమృత్ తెలంగాణ: హైదరాబాదు నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు సీతక్క ఉన్నతధికారులు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన లతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలను అందుకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా వైద్యశాఖ, పంచాయతీ శాఖ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో క్షేత్రస్థాయిలో మారుమూల గ్రామాలలో పర్యటించాలన్నారు.వైద్య అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులు శానిటేషన్ పై నిరంతరం దృష్టి పెడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు.

డ్రైనేజీలు శుభ్రపరచాలని, ఖాళీ ప్రదేశాలలో నిలువ ఉన్న నీటిని తక్షణం తొలగించాలని, వీలు కాని ప్రదేశాలలో మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు.

జ్వరాలు రాకుండా దోమ లార్వా పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వర్షపు నీరుకాని, గ్రామపంచాయతీ సరఫరా చేసిన నీరు కానీ నిలువ ఉంచరాదని, నీరునిలువ చేసుకున్న వాటిపై మూతలు పెట్టి భద్రపరుచుకోవాలన్నారు. డ్రై డే చేపట్టి, కొబ్బరి బోండాలు, పాడైన కూలర్లు, పాత టైర్లు తొలగింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

అపరిశుభ్రత ఉన్నచోట శుభ్రపరుస్తూ బ్లీచింగ్ చల్లించాలని దోమలు ఉన్నచోట ఫాగింగ్ చేపట్టాలన్నారు. మురుగు కాలువలలో దోమలు పెరగకుండా స్ప్రే చేయించాలన్నారు. త్రాగునీటి సరఫరా లో పైపులైన్ల లీకేజీ గుర్తించాలని మరమ్మతులు ఉంటే తక్షణం చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచి త్రాగునీటిని క్లోరినేషన్ చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. పనుల వివరాలను ప్రతిరోజు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.

గ్రామపంచాయతీ అధికారులు వర్షాలు కురుస్తున్నందున విష పురుగులు సంచరించకుండా చెత్త చెదారం తొలగింప చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జెడ్పి. సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి



కట్టంగూర్ అమృత్ తెలంగాణ: యువత డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్, వద్దు ఆరోగ్యం ముద్దు నినాదంతో డివైఎఫ్ఐ చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కట్టంగూరు మండల కేంద్రానికి చేరుకుంది వారికి స్థానిక డివైఎఫ్ఐ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు.యువత డ్రగ్స్ గంజాయి, బెట్టింగ్ యాప్ లకు వ్యసనపరలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని అలాంటి యువత మత్తుకు బానిస కావొద్దు అన్నారు. మత్తులో విచక్షణ కోల్పోయి తన సొంత వాళ్ళ మీద కూడా హత్యలు, హత్యాచారాలు చేస్తూ వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. యువతకు డ్రగ్స్ , గంజాయి, బెట్టింగ్ యాప్ ల పై అవగాహన కల్పించేందుకు తమ సంఘం ఆధ్వర్యంలో చైతన్య యాత్ర చేపట్టినట్లు తెలిపారు

కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి సుధాకర్,ఆఫీస్ బేరర్స్ శ్రీకర్, గుండు నరేష్, కట్ల లింగస్వామి, మహేష్ వంగూరు చంద్రశేఖర్, సిఐటియు మండల కన్వీనర్ సులోచన, ఆరోగ్య మిత్ర చెరుకు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాల ఆంజనేయులు, సింగర్ గోపి ఉన్నారు.

# మినీ ఐసీయూలో 108 నియోనేటల్ అంబులెన్స్ సేవలు..



భువనగిరి :అమృత్ తెలంగాణ: అప్పుడే పుట్టిన నవజాత శిశువులు తల్లి గర్భంలో నుండి పుట్టగానే ఏదో ఒక లోపంతో ఇబ్బంది పడుతూ ఉంటారు. బరువు తక్కువ పుట్టడం శ్వాస సరిగా తీసుకోలేకపోవడం ఉమ్మనీరు మింగడం బిడ్డ అడ్డం తిరిగి పుట్టడం ఎటువంటి సందర్భాలలో మనం వింటూనే ఉంటామన్నారు. అలాంటి ఆపత్కాలంలో మనకు గుర్తు వచ్చేది ఒక్కటే 108 అత్యవసర సేవలు అత్యవసరంగా మెరుగైన సేవలతో 108 లో మినీ ఐసీను తలపించే అత్యాధునికమైన పరికరాలతో శిశువులకు సేవలు అందించడం చాలా గర్వంగా ఉన్నది ప్రస్తుతం ఉన్న రోజుల్లో శిశు మరణాల రేటును తగ్గించే ముఖ్య ఉద్దేశంతో ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా 108 నియోనెటల్అంబులెన్స్ లో ఇంకుబేటర్ అనే పరికరం ద్వారా ఆసుపత్రుల నుంచి హైదరాబాద్ నీలోఫర్ గాంధీ కి తీసుకువెళ్లే సమయంలో శిశువును ఇంక్యుబేటర్ లో పెట్టడం వలన తల్లి యొక్క గర్భంలో ఉన్నట్టుగానే ఉంటుంది ప్రత్యేకత ఏంటి అంటే అప్పుడే పుట్టిన శిశువులకు వెచ్చదనంతో మరియు ఆక్సిజన్ అందించడానికి చాలా అత్యధికమైన టెక్నాలజీతో కూడుకున్నది కావున శిష్యులను తరలించేటప్పుడు ఈ సేవలను వినియోగించడం ఆనందించిన వలసిన విషయం దీనివలన సరైన సమయానికి సరైన విధంగా చికిత్స అందించడం వలన ఎంతో మంది శిశువులకు ఆసరాగా ఉంటుంది మన జిల్లా యాదాద్రి జిల్లాలో బోనగిరి జిల్లా 108 నియోనేటల్ సేవలు అద్భుతంగా అందిస్తున్నాయనారు. ప్రజల నుంచి కూడా శిశువుల ప్రయోజనాల కొరకు ఇటువంటి అంబులెన్స్ కేటాయించడం అనేది చాలా సంతృప్తికరం కూడా వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా అత్యవసర సమయంలో శిశువులను తరలించడానికి వెంటిలేటర్ ఐ వి ఫ్లూడిస్ ద్రావణాలను అందించడానికి కూడా ప్రత్యేకియమైన పరికరాలతో కూడుకొని ఉంటుంది కావున ప్రజలందరూ కూడా 108 సేవలను వినియోగించుకోవాలని ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ అధికారులు ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం, యాదాద్రి జిల్లా 108 ఇంచార్జ్ మహేష్ కుమార్ తెలియజేశారు యాదాద్రి జిల్లా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం.వీలైనంతవరకు నవజాత శిశువులకు అత్యధిక అవసరాలతో సేవలందించే ముఖ్య లక్షణంగానే ఎంతోమంది శిష్యుల ప్రాణాలను కాపాడటం మా ముందున్న ముఖ్య లక్షణం కావున ప్రజలందరూ ఈ యొక్క సేవలను వినియోగించుకోవాలని కొనియాడారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్



భువనగిరి :అమృత్ తెలంగాణ: గ్రామ పాలన అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. భువనగిరి పట్టణంలోని అనంతారం లో రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో (భువనరిగిరి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్) ఏర్పాట్లు చేసిన్నట్లు పరీక్ష ఈ నెల 27న(ఆదివారం ) రోజున నిర్వహించనున్న పరీక్షకు 37 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష వ్రాసే వారు పరీక్ష కేంద్రాలకు గంట ముందే(ఉదయం 9.00గంటలకు) పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# నూతన రేషన్ కార్డులతో అర్హులకు మేలు: కలెక్టర్



ముధోల్ :అమృత్ తెలంగాణ: నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు చేకూరిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నూతన రేషన్ కార్డుల జారీతో పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయని అన్నారు. ముధోల్ నియోజక వర్గానికి సంబంధించి 11 వేల 352 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

17609 మంది కుటుంబ సభ్యుల పేర్ల మార్పు, చేర్పులు జరిగాయని అన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డులు లేని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇక నుంచి ఆ సమస్యలు తీరిపోతాయని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం ఉచితంగా పోషక విలువలు కలిగి పోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. గ్రామాల వారిగా అధికారులు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందిస్తారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ డీలర్లు ప్రజలకు ప్రతీ నెలా క్రమం తప్పకుండా సమయానికి బియ్యాన్ని అందించాలని సూచించారు.

ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ ఉచిత బియ్యాన్ని బయట అమ్ముకోకుండా, వినియోగించుకోవాలని కోరారు. చాలా ఏండ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు ఇవ్వడం మంచి విషయం అని పేర్కొన్నారు.

అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శివకుమార్, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, పాల్గొన్నారు.

# అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జీవో నెంబర్ 49ని తిరిగి తీసుకువస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కవ్వాల్ టైగర్ జోన్‌లో రాకపోకలు నిలిపివేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తరిమి తరిమి కొడతామని అధికారులను హెచ్చరించారు. పోడు రైతులు, అటవీ బిడ్డలపై ఆంక్షలు పెడితే సహించేది లేదని అన్నారు. పద్ధతి మార్చుకోవాలని ఇప్పటికే పలుమార్లు అటవీ శాఖ అధికారులను హెచ్చరించామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు రేషన్ కార్డులను ఇస్తోందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక విషయంలో ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు.

# కబడ్డీ అంటే కరీంనగర్




కరీంనగర్ : అమృత్ తెలంగాణ: జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి దేశానికి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో కబడ్డీ ఆటను కరీంనగర్ జిల్లాలో మరింత అభివృద్ధి చేస్తామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. వారు శుక్రవారం కరీంనగర్ లోని వివేకానంద సీబీఎస్సీ హైస్కూల్లో ప్రారంభమైన ఏపీ – తెలంగాణ 7వ క్లస్టర్ కబడ్డీ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సీసీ విద్యార్థుల నుండి ఘన స్వాగతం అందుకున్న రాజేందర్ రావు, టోర్నీ పతకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ. "కబడ్డీ అంటేనే కరీంనగర్ గుర్తొచ్చేలా చేస్తాం. జిల్లాను కబడ్డీ క్రీడాకారుల కేంద్రంగా తీర్చిదిద్దుతాం. శిక్షణా సదుపాయాలు, అవసరమైన వనరులు అందించేందుకు ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సహకారం తీసుకుంటాం." అని తెలిపారు. క్రీడల్లో గెలుపు– ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించడం గొప్ప క్రీడాస్ఫూర్తికి నిదర్శనమన్నారు. క్రీడలు శారీరక ధృఢతతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, విద్యార్థులు ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. "నిత్యం సెల్‌ఫోన్ పట్టుకుని ఉండకూడదు" అని హెచ్చరించారు.

విజేతలకు నగదు బహుమతులకు హామీ

టోర్నమెంట్ విజేతలకు తన సొంతంగా నగదు బహుమతులు అందిస్తానని ప్రకటించిన రాజేందర్ రావు, ఈ ప్రకటనపై జిల్లా కబడ్డీ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. వివేకానంద స్కూల్ జిల్లా తొలి సీబీఎస్సీ పాఠశాలగా 45 సంవత్సరాలుగా విద్యారంగంలో తనదైన ముద్ర వేసిందని చెప్పారు. ఈ పాఠశాలలో చదివినవారు దేశ విదేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నాడి అమిత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ సంపత్ రావు, జిల్లా కార్యదర్శి మల్లేశం గౌడ్, రిఫరీ బోర్డు చైర్మన్ లక్ష్మీనారాయణ, సీబీఎస్సీ అబ్జర్వర్ లెంక వెంకటరమణ, స్కూల్ చైర్మన్ పోల్సాని సుధాకర్, డైరెక్టర్ లలిత కుమారి, ప్రిన్సిపాల్ రేణుక, ఇతర అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, 800 మంది కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ పోటీలు ఆదివారం వరకు కొనసాగనున్నాయి.

# 27 న జరిగే మహాసభలను విజయవంతం చేయాలి



వీర్నపల్లి :అమృత్ తెలంగాణ: సిరిసిల్లలో జూలై 27న (ఆదివారం) జరగనున్న CITU బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. వీర్నపల్లి మండల కేంద్రంలో సిఐటియు జిల్లా మహా సభల కరపత్రాల శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు అరుణ్ కుమార్ ఆవిష్కరించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలోని బీడీ కార్మికులందరూ ఈ మహాసభలకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అరుణ్ కుమార్ కోరారు. ఈ సభలకు CITU బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రమ, రాష్ట్ర అధ్యక్షులు గోపాలస్వామి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ మహాసభలో బీడీ కార్మికులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నారు. ఎన్నికల హామీ మేరకు రూ. 4000 పెన్షన్ వెంటనే అమలు చేయాలి, బీడీ కార్మికులకు పనికి తగ్గ కనీస వేతనం నిర్ణయించాలి. 1000 బీడీలకు రూ. 600 చెల్లించాలి, పీఎఫ్ తో సంబంధం లేకుండా అందరు బీడీ కార్మికులకు రూ. 4000 పెన్షన్ అమలు చేయాలి. ప్రతి ఒక్క బీడీ కార్మికుడికి పీఎఫ్ అమలు చేయాలి, బీడీ కంపెనీ యజమానులు చేస్తున్న విపరీతమైన దోపిడీని ప్రభుత్వం వెంటనే అరికట్టాలి, 2000 బీడీల పని కోతను నిలిపివేయాలి. నెలకు కనీసం 26 రోజుల పాటు పని కల్పించాలి. బీడీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. బీడీ తయారీకి నాణ్యమైన ఆకు, తంబాకు అందించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత

ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో పలు చోట్ల ఎరువుల కోసం రైతులు డిపోల వద్ద పడిగాపులు పడుతున్న దృశ్యాలు నిత్యకృత్యమయ్యాయి. గంగల తరబడి క్యూలో ఉంటున్నారు. తగినంత ఎరువుల సరఫరా చేయడంలో కేంద్రం విఫలం కాగా.. మరోవైపు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. దీంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాసంగి సాగు ప్రారంభించిన రైతులకు.. ఆలస్యంగా వర్షాలు కురవడంతోపాటు అవసరమయ్యే ఎరువుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే 3 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అందింది. దాంతో జులై నెలలో తీవ్ర కొరత నెలకొంది. ఎరువుల కొరత లేదని అధికారులు చెబుతున్నా.. ఎందుకీ సమస్య వస్తుందన్న దానిపై దృష్టిసారించడానికి సిద్ధపడటం లేదు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నా.. తూ.తూ మంత్రంగా తనిఖీలు తప్ప చర్యలు లేవు.

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొందరు ప్రయివేటు ట్రేడర్స్ కృత్రిమ కొరత సృష్టించి అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఎరువులకు బదులు ఇతర ఎరువులను కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు కావల్సిన కంపెనీ ఎరువులు ఇవ్వకపోవడంతో ఆయా మండలాల్లో ప్రభుత్వ ఎరువుల కేంద్రాల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎరువుల కొరత ఉందని పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్న 150 బ్యాగుల ఫెర్టిలైజర్‌ను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. అదేవిధంగా భీంపూర్ మండలం నుంచి ఇతర ప్రాంతానికి తరలిస్తున్న ఎరువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో అధికారులు విస్తృతంగా ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్నారు.

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యధిక రైతులు వర్షాధారిత పంటలు పండిస్తుంటారు. ప్రస్తుతం సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న తరుణంలో ఎరువుల కొరత అన్నదాతలను వేధిస్తోంది. ఎరువులు దొరకవేమోనని రైతులు దుకాణాలకు పరుగులు తీస్తున్నారు. ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. పెద్దఎత్తున రద్దీ ఏర్పడటంతో నిర్వాహకులు టోకెన్ సిస్టమ్ ద్వారా పంపిణీ చేస్తున్నారు. అయితే, వరుసలు కట్టిన రైతులను చూసి ఎరువుల కొరత తీవ్రంగా ఉందని పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాగవుతున్న 17లక్షల ఎకరాలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచామని, రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

సొసైటీలకు చేరిన ఎరువులు

వ్యవసాయ అధికారులు అవసరానికి మించి ఎరువులు కావాలని ప్రభుత్వానికి



ప్రతిపాదించగా.. ఇదివరకే 50 శాతం ఆయా జిల్లాలకు ఎరువులు చేరాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వచ్చిన స్టాక్ నుంచి 50శాతం వరకు రైతులకు అందాయి. ఆగ్రో సేవా కేంద్రాలు, డీసీఎంఎస్, హాకా, పీఏసీఎస్, ఎన్‌జీఓస్, ప్రయివేటు డీలర్ల ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించి రూ.266.50కు బస్తా విక్రయిస్తున్నారు. ఆయా మండలాల్లో సొసైటీలు అందుబాటులో లేక ఇతర మండలాలకు రైతులు వెళ్లడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణీ

రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో మొత్తం 234 ఎరువుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. యూరియా, డీఏపీ, ఎస్ఎస్‌పీ, ఎంఓపీ, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి. విడతల వారీగా వచ్చిన ఎరువులను ఆయా సొసైటీలకు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాల్లో 20వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేయగా మరో 25వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలుపుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లాకు 60వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని ప్రతిపాదించగా ప్రభుత్వం ఇదివరకు 28వేల మెట్రిక్ టన్నులు కేటాయించింది. అందులో 12వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేయగా.. 16వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. మంచిర్యాల జిల్లాలో 78వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. 49వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు చేరాయి. ప్రస్తుతం 14వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉండగా మరో 28వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉంది.

రైతుల ఆందోళనలకు కారణమిదేనా?

ప్రయివేటు డీలర్లు తమకు ఎక్కువ మార్జిన్ లభించే ఎరువులను అంటగట్టేందుకు ఇతర కంపెనీలతో కుమ్మక్కై రైతులను ఆందోళనకు గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దుకాణాల కన్నా అత్యధికంగా ఉన్న ప్రయివేటు దుకాణాల యజమానులనే రైతులు నమ్ముతుంటారు.

# అటవీ ప్రాంత అభివృద్ధికి ప్రతిపాదన




కాటారం : అమృత్ తెలంగాణ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో శుక్రవారం అటవీ శాఖ జిల్లా అధికారి నవీన్ రెడ్డి పర్యటించారు. కాటారం రేంజ్ పరిధిలోని ప్రతాపగిరి గుట్ట అటవీ ప్రాంతంలో రోడ్డు, కల్వర్టులు, నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు వాటర్ ట్యాంకులు సోలార్ విద్యుత్తు పరికరాలు సమకూర్చేందుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా సందేహాలు ఉంటే తెలుపాలని అధికారులను కోరారు. ఆయన వెంట

మహాదేవపూర్ డివిజన్ అటవీశాఖ అధికారి సందీప్, ఎఫ్ ఆర్ ఓ స్వాతి, డివై ఆర్ఓ సురేందర్, డిఆర్ఓ శ్రీనివాస్, ఎఫ్ ఎస్ ఓ చంద్రశేఖర్, బీట్ ఆఫీసర్లు మొయినుద్దీన్, రాజేందర్, అశోక్ సంజీవ్, బేస్ క్యాంప్ సిబ్బంది అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో పశువుల కొవ్వుతో నూనె తయారీ

పరకాల:అమృత్ తెలంగాణ: పరకాల కేంద్రంగా పశువుల కొవ్వుతో గుట్టుచప్పుడు కాకుండా నూనె తయారు చేస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కుటీర పరిశ్రమగా సాగుతున్న ఈ దందా గోమాంస విక్రయం దారుల ఇంటింటికి సాగుతున్నట్లు కొందరు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పరకాలలో ఈ దందా కొన్నేళ్లుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. పరకాల లోని కొంతమంది మాంసం విక్రయదారులు గోవుల నుంచి తీసిన కొవ్వును ఆయిల్ తయారీకి ఉ పయోగిస్తున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ మేరకు నవ తెలంగాణ పత్రిక శుక్రవారం జరిపిన క్షేత్రస్థాయి సర్వేలో పరకాల మాదారం కాలనీలోని ఓ ఇంట్లో ఆయిల్ తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొవ్వును ప్రత్యేక కడాయిలో పొయ్యి మీద



ఉడిపిస్తూ తద్వారా ఏర్పడే ఆయిల్ ను రేకు పీపాలో నింపి విలువ చేయగా బయట నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తున్నట్లు ఆయిల్ తయారీ నిర్వహకులు తెలపడం గమనార్హం. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారంపై స్థానికంగా కలకలం రేగుతోంది. ఈ ఆయిల్ ను పరకాల కేంద్రంగానే విక్రయిస్తున్నారా? బయటికి తరలిస్తున్నారా? ప్రజలు తినే ఆయిల్ కు వినియోగిస్తున్నారా? అనే చర్చలు పరకాలలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. పరకాల కేంద్రంగా ఇంత బహిరంగంగా దందా జరుగుతుంటే ఫుడ్ సేఫ్టీ అధికారులకి కానరావడం లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.?

వీర్నపల్లి :అమృత్ తెలంగాణ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడిగి తెలుసుకున్నారు. వీర్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది, ఓపీ రిజిస్టర్, మందులు, వైద్యం అందించే గదులను పరిశీలించారు. పీ హెచ్ సీ ద్వారా నిత్యం ఎందరికి వైద్యం అందిస్తున్నారో డాక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. దవాఖాన కు వైద్య చికిత్స కోసం వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వారి ఆరోగ్య సమస్యల పై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి గత నవంబర్ నెలలో శంకుస్థాపన చేసిన పనులు ఇంకా మొదలు పెట్టకపోవడం పై ఆర్ అండ్ బీ డీఈ కి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. వీరి వెంట అధికారులు , ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్‌లో కాఫీ లేదా వాటర్ గ్లాస్‌తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్‌లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్‌ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫొటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్‌కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్‌గా, కాన్ఫిడెంట్‌గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్‌లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?

మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్‌డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్‌నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్




డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్‌కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

# పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ

ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.






# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com